# ఆకాశవాణి హైదరాబాద్ విభాగం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేదీ: 22.06.2025** **సమయం:13:10 గంటలు**

## ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్లు ప్రారంభిస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు.
2. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కుటుంబం పై సిబిఐ విచారణ జరిపించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.
3. అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు.
4. ఆపరేషన్ సింధు కింద ఇప్పటివరకు ఇరాన్ నుండి 1,117 మంది భారతీయులను స్వదేశానికి తరలించామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

.........................................................

**CANCER HOSPITAL**

నందమూరి తారక రామారావు ఐకానిక్ లీడర్ ....లెజెండరీ యాక్టర్ అని సినిమా, సామాజిక సేవలో ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తి అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. హైదరాబాద్ లో బసవతారకం కేన్సర్ హాస్పిటల్ 25వ వార్షికోత్సవ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈరోజు పాల్గొన్నారు. కేన్సర్ తో మరణించిన నందమూరి తారక రామారావు భార్య బసవతారకం పేరిట ఎన్టీఆర్, 25 ఏండ్ల కిందట ఈ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని గవర్నర్ అన్నారు.

మారుతున్న జీవనశైలితో క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరిగిపోయిందని... కేన్సర్ సమస్య దేశవ్యాప్తంగా పెరుగుతోందని వైద్య ఆరోగ్. శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఏటా 50 నుంచి 55 వేల మంది కొత్తగా కేన్సర్ భారిన పడుతున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ యూనిట్లను ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. కేన్సర్ వ్యాధి నిర్ధారణ చికిత్స, డే కేర్ కీమోథెరపి, పాలియేటివ్ కేర్ వంటి సేవలన్నీ ఈ సెంటర్లలో అందిస్తామని దామోదర రాజ నరసింహ చెప్పారు .

పీటీసీ సంగారెడ్డి

**పొంగులేటి –ఖమ్మం :**

అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఈ రోజు ఆయన ఖమ్మం జిల్లాలోని పలు గ్రామాల్లో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఖమ్మంలోని నాయుడుపేట జంక్షన్ వద్ద 4 కోట్ల రూపాయలతో ఖమ్మం - మహబూబాబాద్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సంవత్సరన్నర కాలంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తున్నామని, పేదలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేపట్టామన్నారు.

పిటిసి, ఖమ్మం

**WGL VOICE BYTE**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన పైన ప్రజలలో విభిన్న వర్గాల నుండి హర్షం వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా రైతాంగానికి ప్రతి సంవత్సరం పెట్టుబడి సాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన ఎంతగానో ఉపయోగపడుతోందని వరంగల్ జిల్లా నర్సంపేట కు చెందిన రైతు శ్రీనివాస్ ఆకాశవాణికి తెలిపారు.

**సౌండ్ బైట్.. శ్రీనివాస్ (నర్సంపేట రైతు)**

వరంగల్ జిల్లా పీటీసి

**METRO 2ND PHASE**

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టు కు సంబంధించిన ప్రతిపాదనతో పాటు అవసరమైన అన్ని పత్రాలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి సమర్పించింది. రాష్ట్ర ప్రభుత్వం రెండో దశ ప్రాజెక్టుకు సంబంధించిన పరిపాలన అనుమతులను ఇటీవలే ఇచింది 86.1 కిలోమీటర్లతో మెట్రో రెండో దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. 19 వేల 579 కోట్ల రూపాయలతో మెట్రో రెండో దశ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంతో మెట్రో రెండో దశ నిర్మాణం చేపట్టనున్నాయి.

DESK

**PONGULETI SRINIVASA REDDY**

రాష్ట్రంలో రెండో విడత ఇళ్ల మంజూరును త్వరలోనే ప్రారంభిస్తామని రెవిన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆయన నిన్న భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించాకే తాము ఓట్లడుగుతామని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. పోడు వ్యవసాయం చేసుకునే రైతులను అటవీ అధికారులు ఇబ్బందులు పెట్ట వద్దని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని ...... పదేళ్లలో రైతులు ఎదుర్కొన్న సమస్యలు చెప్పుకోవడానికి రెవెన్యూ సదస్సులు దోహదపడ్డాయని శ్రీనివాస రెడ్డి చెప్పారు.

DESK

**BANDI SANJAY ON KCR**

కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కుటుంబం పై సిబిఐ విచారణ జరిపించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. కరీంనగర్ లో ఈరోజు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి సర్కార్ రక్షణ కవచంగా మారిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్,

బీఆర్ఎస్  పార్టీలు రెండూ.....రూపాయి నాణేనికి బొమ్మా బొరుసు లాంటివి అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్  పై  తమ పార్టీ విధానం  చాలా స్పష్టంగా ఉందని ఆయన చెప్పారు.

PTC  KRMNR

**DGP ON DRUGS**

పోలీస్ సిబ్బందితో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలు, ప్రజల సమష్టిగా  కృషి చేస్తేనే  డ్రగ్స్, ఇతర నిషేధిత మత్తు పదార్థాల్ని కట్టడి చేయగలమని డీజీపీ జితేందర్ అన్నారు. పాఠశాల స్థాయి నుంచే యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. హైదరాబాద్  కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అవగాహన వారోత్సవాలను ఆయన ప్రారంభించారు.

DESK

BREAK....

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**TUMMALA REVIEW AT KRMNR**

కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని ఫార్మస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో అకాడమిక్ భవనం, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొన్నం ప్రభాకర్ లు కలిసి ఈ రోజు  భూమి పూజ చేశారు. అనంతరం కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆడిటోరియం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు.ఈ సమీక్ష లో ఉమ్మడి జిల్లా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు  వారి వారి జిల్లాలో వ్యవసాయ పరిస్థితుల పై సమీక్ష లో వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ

**తుమ్మల నాగేశ్వర రావు  వాయిస్ బైట్**

PTC KRMNR

**ASFBD PM JUGA**

గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం జుగా తీసుకువచ్చిందని ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లాలో అమలవుతున్న జుగా గురించి ఆకాశవాణికి వివరిస్తూ దీపక్ తివారి

**దీపక్ తివారీ వాయిస్ బైట్**

ఆసిఫాబాద్ జిల్లా పిటిసి

**WEATHER**

రాష్ట్రంలో ఈరోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ వర్షాలు పడే సూచనలున్నాయని ప్రకటించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, తదితర జిల్లాల్లో బలమైన ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది. హైదరాబాద్ లో ఈరోజు ఆకాశం మేఘావృతమై ఉండి..... తేలిక పాటి వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆసమయంలో గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించింది.

DESK

**REV. NEPAL-SRI LANKA-OP SINDHU**

ఆపరేషన్ సింధు కింద ఇప్పటివరకు ఇరాన్ నుండి 1,117 మంది భారతీయులను స్వదేశానికి తరలించామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మషద్ నుండి న్యూఢిల్లీలో నిన్న రాత్రి దిగిన ప్రత్యేక విమానంలో 290 మంది భారతీయ పౌరులు ఇరాన్ నుండి సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారని తెలిపింది. నిన్న సాయంత్రం, మషద్ నుండి మరో విమానం ఇరాన్ నుండి 310 మంది భారతీయ ప్రజలతో న్యూఢిల్లీ చేరుకుంది. ఇదిలాఉండగా

ఘర్షణలు నెలకొన్న ఇరాన్ నుండి ఆపరేషన్ సింధు కింద తమ ప్రజలను తరలించడంలో సహాయం చేసినందుకు నేపాల్, శ్రీలంక దేశాలు భారతదేశానికి కృతజ్ఞతలు తెలిపాయి. నేపాలీ విద్యార్థులను తరలించడంలో సహాయం చేసినందుకు భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్‌కు నేపాల్ విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవ్ బా కృతజ్ఞతలు తెలిపారు. ఇరాన్ నుండి నేపాలీ జాతీయులను తరలించడంలో భారతదేశం త్వరితగతిన సహాయం చేసినందుకు ఆమె సామాజిక మాధ్యమ పోస్ట్‌లో కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రజలతో పాటు ఇరాన్ నుండి శ్రీలంక ప్రజలను కూడా తరలించడంలో సకాలంలో సహాయం చేసినందుకు భారత ప్రభుత్వానికి శ్రీలంక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

**NSD**

**CLOSING ANNOUNCEMENT**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం.... తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.